క్లుప్తంగా

మనోధైర్యాన్ని కల్పించాలి


దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి భార్గవి

జమ్మలమడుగు : మానసిక దివ్యాంగులకు మనోధైర్యాన్ని అందించాలని సివిల్ కోర్టు జడ్జి ఎస్.భార్గవి తెలిపారు. మంగళవారం మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గూడెంచెరువులో ఉన్న జ్యోతి మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు ఆమె పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడారు. మానసిక దివ్యాంగులకు ఎటువంటి సాయం అందించగలిగితే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తామని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

సింహాద్రిపురం : మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. మండలస్థాయి అధికారులు, మండల ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు హాజరుకావాలని ఆయన తెలిపారు. అధికారులు వారి శాఖలకు సంబంధించిన నివేదికలతో హాజరు కావాలన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షంషాద్ బేగం

కమలాపురం : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసిన వారికి జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షంషాద్‌బేగం తెలిపారు. మంగళవారం స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు పూర్తి అయిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే వారికి కఠిన, చట్టపరమైన శిక్షలు పడతాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శుభశమ్మ, విద్యార్థులు, ఆశా, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఏపీఓకు సన్మానం

పెండ్లిమర్రి : మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఏపీఓగా పనిచేస్తున్న రామాంజనేయరెడ్డి, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లను మంగళవారం ఎంపీడీఓ సభా భవనంలో డ్వామా ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డిలు సన్మానం చేశారు. ఏపీఓ రామాంజనేయరెడ్డి సిద్దవటానికి బదిలీ చేశారన్నారు. సిద్దవటంలో పనిచేస్తున్న ఏపీఓ ఓబులమ్మను పెండ్లిమర్రికి బదిలీ చేశారు. ఏపీఓ ఓబులమ్మ, ఈసీ అన్నావాయక్, టెక్నికల్ అసిస్టెంట్లను ఉపాధి వేస్ అసిస్టెంట్లు ఘనంగా పలికారు.

పరామర్శ

కమలాపురం : మండలంలోని దాదిరెడ్డిపల్లెకు చెందిన లక్ష్మీదేవి, రాజేశ్వరీలు కొద్దిరోజుల క్రితం పొలం పనులు చేస్తుండగా పాము కాటుకు గురై మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి లక్ష్మీదేవి భర్త సుబ్బరాయుడు, రాజేశ్వరీ భర్త సుధాకర్‌లను పరామర్శించారు.

నివాళి


నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి నివాళులర్పించారు. మండలంలోని ఇజ్రాయిల్‌నగర్ గ్రామానికి చెందిన మహబూబ్‌బాషా, సయ్యద్ హసీనాలతో పాటు, ప్రొద్దుటూరుకు చెందిన మరో ఇద్దరు సోమవారం ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందారు. ఎమ్మెల్యే మృతుల స్వగృహాలకు వెళ్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గజ్జల శ్రీరామ్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన రాజుల మధుసూదనరెడ్డి(28) వల్లూరు మండలంలోని తొల్లగంగనపల్లె గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు మధుసూదనరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం జగనన్న లక్ష్యం


కమలాపురం : రోగులకు మెడికల్ కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


పెద్దముడియం : పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

కమలాపురం : రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా చూడాలన్నదే సీఎం జగనన్న లక్ష్యం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లె సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. రోగులను పలకరించి మీ అందరి కోసమే జగనన్న ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారని, మీరంతా వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించి అనంతరం రోగులకు వైద్య కిట్లు అందజేసి మాట్లాడారు. రెండు వారాలుగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి రోగులను గుర్తించారన్నారు. వారందరినీ ఒక చోటికి చేర్చి స్పెషలిస్ట్ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. రూ.1200 విలువ జేసే వైద్య పరీక్షలను ఉచితంగా చేయడమే కాక మందులు కూడా పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు. మహానేత వైఎస్సార్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ఏర్పాటు చేస్తే ఆయన తనయుడు మరో అడుగు ముందుకేసి 2348 రోగాలను ఆరోగ్య శ్రీలో చేర్చారన్నారు. హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ గండి భారతి, సర్పంచ్ రమేశర్, మా ర్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌పీ షుల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మహ్మద్‌సాదిక్, మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, తహసీల్దార్ నరస్తున్, ఎంపీడీఓ జ్యోతి, స్థానిక నాయకులు గండి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : పేదప్రజల ఆరోగ్యం కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, డీఎంహెచ్ఓ నాగరాజులు తెలిపారు. మండలంలోని తిప్పిరెడ్డిపల్లె పంచాయతీలోని దర్గా రోపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే వైద్య పరీక్షలు సక్రమంగా చేస్తున్నారా లేదా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో వైద్యులచే రక్త పరీక్ష చేయించుకున్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాల య్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఆగ్రోకార్పొరేషన్ డైరెక్టర్ వాడాల శివ, జేసీఎస్ మండల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ మమత, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, నాగిరెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదలకు వరం లాంటివని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సుద్దపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మొదట ఐసీడీఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించి అనంతరం వైద్య సేవలపై ఆరా తీసి మాట్లాడారు. ఒక వైద్యుడు ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో వైఎస్సార్ పాలన ద్వారా చూశామన్నారు. ఇప్పుడు ఆయన తనయుడు సీఎంగా తండ్రి మించిన పాలన అందిస్తున్నారన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు ఇలాంటి కార్యక్రమం చేయాలనే ఆలోచన ఎప్పుడైనా వచ్చిందా అని ప్రశ్నించారు. టీడీపీ ఎన్నికు ట్రలు చేసినా మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్.సుధాకర్‌రెడ్డి, సి.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, గ్యాస్ శివారెడ్డి, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని తప్పెట్ల గ్రామ సచివాలయం ఆవరణలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 328 మందికి వైద్య సేవలను అందించినట్లు ఎంపీడీఓ జవేద, తహసీల్దార్ శంకర్‌రావు తెలిపారు. 10 మందిని ఉన్నత స్థాయి వైద్య సేవలకై రెఫర్ చేశారు. అవ్వా తాత కార్యక్రమం కింద 75 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం మందులను, ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ప్రసాద్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో

వీరపునాయునిపల్లె : మండలంలోని కొమ్మద్ది సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తనిఖీ చేసి అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, వైద్యులు, మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి, సర్పంచ్‌లు తిరుపాలమ్మ, భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని కె.ఎర్రగుడిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి పాల్గొని పరిశీలించి మాట్లాడారు. అనంతరం 483 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు చక్రాయపేట, సురభి వైద్యులు వాణి, శివప్రసాదులు తెలిపారు. ఎర్రగుడి, కె.రాజుపల్లె సర్పంచులు హరిశేఖర్‌నాయుడు, శంకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గఫూర్, ఈఓపీఆర్డీ రాజసింహ నరేంద్ర, ఎంపీడీఓ శివారెడ్డి, కడప జీజీహెచ్ వైద్యులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


వల్లూరు : తప్పెట్లలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


వీఎన్‌పల్లె : వైద్య శిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

జమ్మలమడుగు : మున్సిపాలిటీ పరిధిలోని నాగులకట్ట అర్బన్‌హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం వరకు వైద్యులు నాగులకట్ట, టీచర్స్‌కాలనీ ప్రజలకు వైద్య సేవలను అందిస్తారన్నారు.

నేడు కలమల్లలో..

ఎర్రగుంట్ల : కలమల్లలోని రెండవ గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి హాజరవుతారని ఎంపీడీఓ రమణమ్మ మంగళవారం తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు కమలాపురంలో

కమలాపురం : పట్టణంలోని జ్యోతిబా పూలే స్కూల్‌లో ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హాజరు కానున్నారని కమిషనర్ రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు ఆరోగ్య విభాగ సురక్షా కేటాయించిన అధికారులు, సిబ్బంది అంతా తమ కిట్లతో హాజరు కావాలన్నారు.

నేడు తోల్లగంగనపల్లెలో..

వల్లూరు : మండలంలోని తోల్లగంగనపల్లెలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరవుతారని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగే ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

వల్లూరు : మండల కార్యాలయాల సముదాయం ఆవరణలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ జవేద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయరామరాజు పాల్గొంటారన్నారు. మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

బ్యాడ్మింటన్‌లో జిల్లాస్థాయికి ఎంపిక

ముద్దనూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నియోజకవర్గస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో గెలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్–14 విభాగంలో డబుల్స్ బాలుర విభాగంలో చక్రధర్, సింగిల్స్‌లో నరేంద్రలు, అండర్–17 డబుల్స్‌లో జయంత్, సింగిల్స్‌లో వెంకటేష్‌లు జిల్లా స్థాయి షటిల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రాజబాబు, ఫిజికల్ డైరెక్టర్ మాధవరెడ్డిలు తెలిపారు.

క్రీడాసామగ్రి పంపిణీ

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో క్రీడాసామగ్రిని పంపిణీ చేశారు. మంగళవారం కళాశాల వ్యాయామవిద్య, క్రీడాశాస్త్ర విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పోతల వెంకటరామిరెడ్డి క్రీడాకారులకు క్రికెట్ కిట్, వాలీబాల్స్, బ్యాడ్మింటన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజు, మాజీ అధ్యక్షుడు డా. రంగనాథరెడ్డి, ఆలోన్స్‌బాబు, కళాశాల ఇన్‌చార్జి ఫిజికల్ డైరెక్టర్ టి.హజరత్తయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎర్రగుడిపాడు పీఏసీఎస్ చైర్ పర్సన్‌గా కరుణరెడ్డి

కమలాపురం : ఎర్రగుడిపాడు సింగిల్ విండో చైర్ పర్సన్‌గా భూమిరెడ్డి వెంకటకరుణ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం కాలపరిమితి పూర్తికావడంతో స్పెషలాఫీసర్ పాలన సాగుతోంది. ఇటీవల కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పీఏసీఎస్ కొత్త పాలక వర్గాన్ని నియమించాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కోరారు. దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన పీఏసీఎస్ ఖాళీలను భర్తీ చేస్తూ వైఎస్సార్ జిల్లా కమలాపురం మండలం ఎర్రగుడిపాడు పీఏసీఎస్ కొత్త కమిటీని నియమించినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎర్రగుడిపాడు పీఏసీఎస్ చైర్ పర్సన్‌గా భూమిరెడ్డి వెంకటకరుణ్ కుమార్‌రెడ్డి, సభ్యులుగా రామకృష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలను నియమించినట్లు ఆయన తెలిపారు. వీరు కొత్తపాలక వర్గంగా కొనసాగనున్నారు.

నాణ్యతగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టండి


ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్

పులివెందుల టౌన్ : నాణ్యతగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. మంగళవారం జగనన్న కాలనీలో జరుగుతున్న పనులను కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఒకేసారి 104 ఇళ్లకు స్లాబ్ వేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నిరుపేదకు ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఊర్లే నిర్మిస్తున్నారన్నారు. ఇళ్ల పనులు... నాణ్యతగా చేపట్టాలి... అన్ని ఆప్షన్లు ఎవరూ పెట్టుకోవద్దన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్థు, ఫిల్ కోశర్, రాజశేఖర్, డేనియల్, సిద్ధయ్య, మాజీ కౌన్సిలర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

తొలి దశలో గుర్తిస్తే కాన్సర్‌ను జయించవచ్చు


కాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫాదర్ సుధాకర్

కడప కల్చరల్ : కాన్సర్ సోకడాన్ని తొలి దశలో గుర్తించగలిగితే నయమవుతుందని, దాని గురించి భయం అవసరం లేదని పునీత జోసెఫ్ తెలుగుమీడియం హైస్కూలు ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ సుధాకర్ అన్నారు. కడప నగరం మరియాపురంలోని మల్టీపర్పస్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం హైస్కూలులో జిల్లా టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ సుబ్బరాయుడు, శ్రీధర్ పర్యవేక్షణలో కాన్సర్ పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాని నిర్వహించారు. కాన్సర్‌గ్నానికి ప్రారంభించిన ఫాదర్ సుధాకర్ మాట్లాడుతూ కాన్సర్ వ్యాధి కంటే అది సోకిందన్న భయమే మనిషిని కుంగదీస్తుందని, నగు జబ్బు ఆ భయమేనని, భయాన్ని దూరం చేసుకుని తొలిదశలో దాన్ని గుర్తించగలిగితే వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందితే కాన్సర్ కూడా తప్పక నయం అవుతుందని అన్నారు. ఆహారపు అలవాట్ల కారణంగా కాన్సర్ వ్యాధి వస్తుందని, ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉన్నత జీవనాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు శ్యామల, వసంత, బాలకొండ, మరియన్న, ప్రసాద్, యాగప్ప తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి


డ్రగ్స్ అనర్థాలను వివరిస్తున్న నాగలక్ష్మి

వైవీయూ : డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ కమిషనర్ నాగలక్ష్మి కోరారు. మంగళవారం కడప నగరంలోని ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాలలో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్స్'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి భావిభారత పౌరులని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వాడకం కలిగే అనర్థాలను వివరించారు. ఎస్ఈబీ సూపరింటెండెంట్ ఆఫ్ ఎస్ఈబీ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు గొప్పగా ఉంటున్నాయని, అయితే వాటిని ఆచరణలో పెట్టడంలో సఫలం కావడం లేదన్నారు. మంచి స్నేహితులను ఎంపికచేసుకుని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. వీరసుధర్శన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షుడిగా శ్రీరాములు

పులివెందుల టౌన్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి మంగళవారం నూతన బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడిగా కొడిమ్యాల శ్రీరాములును నియమించారు.

ప్రశాంత జీవితం గడపాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రస్తుత బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి గురవుతున్నారని, టెన్షన్‌కు దూరంగా ప్రశాంత జీవితాన్ని గడపాలని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత రిమ్స్ లోని విభిన్న ప్రతిభావంతుల పునరావాస కేంద్రంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అలోషియా వ్యవస్థాపకులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

చెక్క భజన కళాకారులను ఆదుకోవాలి

వీరపునాయునిపల్లె : చెక్క భజన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని రాయలసీమ చెక్క భజన సంఘం అధ్యక్షుడు గంగిదేవర పెద్ద మహానందయ్య కోరారు. మంగళవారం మండలంలోని సంఘమేశ్వర దేవస్థానంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జానపద కళాకారులు వయస్సు రీత్యా ఇబ్బందులు ఎదుర్కొంటూ కార్యక్రమాలు చేయలేక అనారోగ్యంతో బాధపడుతున్నారని అటువంటి వారిని గుర్తించి వారికి సహాయం అందించేందుకు ఒక ట్రస్టు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మునుయ్య, చెక్క భజన కళాకారులు పాల్గొన్నారు.

ప్రోత్సాహం ఎంతో అవసరం

పులివెందుల రూరల్ : విద్యార్థుల ఉన్నత చదువులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని పాఠశాల హెచ్ఎం కమలనాథరెడ్డి తెలిపారు. మంగళవారం నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల ప్రస్తుత పరిస్థితుల్లో క్రమశిక్షణతో పాటు విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులతో చర్చించారు. ఇప్పటి నుంచే కష్టపడితేతాన్ని అలవరచుకుని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

కడప స్పోర్ట్స్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు మదనపల్లెలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో జిల్లా అండర్–19 క్రీడాకారులు సత్తాచాటారు. అండర్–19 బాలికల విభాగంలో ప్రథమస్థానం, బాలుర విభాగంలో మూడోస్థానం సాధించడంతో పాటు పలువురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని మంగళవారం కడప నగరంలోని జంబర్ట్రీడియట్ కార్యాలయం వద్ద ఆర్జేడీ రవి, డీవీఈఓ శ్రీనివాసులరెడ్డి, ఆర్ఐఓ రమణరాజులు అభినందించారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సీతమహాలక్ష్మి, వి.విష్ణువర్ధన్‌రెడ్డి, భానుశ్రీ, భావన, సావిత్రి, మనీషలను వారు అభినందించారు.

పాడి రైతులు సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి పెట్టాలి


ఆధునిక పద్ధతి ద్వారా జన్మించిన పెయ్యదూడ

వీరపునాయునిపల్లె : పాడి రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిపెట్టాలని మండల పశువైద్యాధికారి సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతుల కొరకు పెయ్యదూడలను(ఆడ) ఉత్పత్తిచేసేందుకు నూతన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. మేలు జాతి లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టిన వీర్య నాళికలను పాడి రైతులకు ఈ పథకం ద్వారా రాయితీతో అందిస్తారన్నారు. రెండు పర్యాయాలు కృత్రిమ గర్భధారణ చేయాల్సి ఉంటుందని దీనికి రెండు నాళికలు అవసరమని వీటి ధర రూ.1350 కాగా ప్రభుత్వం రూ.850 రాయితీ పోను రూ.500కు పాడి రైతులకు అందిస్తుందన్నారు. ప్రస్తుతం మండలంలో 120 మంది పాడి రైతులు వారి పశువులకు ఈ వీర్య నాళిక ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించడంతో ఇప్పటికి 64 పశువులు గర్భం దాల్చాయన్నారు. ఈ వీర్య నాళిక ద్వారా గర్భం దాల్చిన 11 పశువులు పెయ్యదూడలకు జన్మనిచ్చాయన్నారు. ఈ పథకాన్ని మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పాడి రైతులు వినియోగించుకుని పెయ్య దూడలను మాత్రమే ఉత్పత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయండి


రైల్వే అధికారులతో మాట్లాడుతున్న ఏపీ రాష్ట్ర ఉర్దూ అకాడమీ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి

ఎర్రగుంట్ల : స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు సంబంధించి త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి గుంతకల్లు డీఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను మంగళవారం ఫోన్ ద్వారా సూచించారని ఏపీ రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ మేనేజర్ మోహన్‌రెడ్డి, స్టేషన్ మాస్టర్ విజయకుమార్ లను కలసి మాట్లాడారు. రైల్వేఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు గాను రూ.37 లక్షలు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు శివకుమార్‌లు పాల్గొన్నారు.

పాడి రైతుల ఆర్థిక ప్రగతికి తోడ్పడాలి

ముద్దనూరు : పశువైద్య సిబ్బంది పాడిరైతులకు అందుబాటులో ఉండి ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఏ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక పశువైద్య సహాయ సంచాలకుల కార్యాలయంలో ముద్దనూరు, కొండాపురం మండలాల సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాడిరైతులు, గొర్రెల కాపరుల యజమానులకు కలిగే ప్రయోజనాలను సకాలంలో అందించి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఎస్ఎస్ఎస్‌ను ఉపయోగించి పెయ్యదూడలను, ఆవులు, గేదెలలో ఈనే విధానాన్ని వివరించారు. సమావేశంలో డాక్టర్ శివరామిరెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ వాసా శ్రీనివాసులు వ్యాధుల ప్రబలకుండా వ్యాధినిరోధక టీకాలు, 1962 టోల్‌ఫ్రీ నంబరు, సంచార వైద్య గురించి వివరించారు. సమావేశంలో డాక్టర్ రాజశేఖర్‌రాజు, డాక్టర్ హేమబిందు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంతరిక్ష అంశాలపై అవగాహన పెంచుకోవాలి

వైవీయూ : అంతరిక్ష అంశాలపై ఆసక్తి, అవగాహన పెంపొందించుకోవాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ సూచించారు. మంగళవారం కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా కళాశాల ఫిజిక్స్ విభాగం, జనవిజ్ఞానవేదిక సంయుక్త ఆధ్వర్యంలో అంతరిక్ష అంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇస్రో ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించిన చంద్రయాన్–3 స్ఫూర్తితో మరెన్నో అంతరిక్ష ప్రయోగాలకు మార్గం సుగమం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు రఘునాథరెడ్డి, నగర కార్యదర్శి శివరాం, భౌతికశాస్త్ర అధ్యాపకులు డా. శివారెడ్డి సుధాకర్‌రెడ్డి, బయప్పరెడ్డి, భూషణ్‌రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సత్కారం

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఏపీఎస్ ఆర్టీసీ కడప డిపోలో పనిచేస్తున్న ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లను సన్మానించామని కడప డిపో మేనేజర్ ఢిల్లీశ్వరరావు తెలిపారు. మంగళవారం డీఎం కార్యాలయంలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని లాభాల బాటలో పయనింపజేసేందుకు ప్రతి ఒక్క రూ తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు. అసిస్టెంట్ మేనేజర్ కన్యాకుమారితో కలిసి బాబు, ఎస్ఏల్ కృష్ణ, రవిశేఖర్‌రెడ్డి, గణేష్‌సింగ్, వరకుమార్‌లను సత్కరించారు.

జిల్లా కళాశాలలకు అభినందన

వైవీయూ : నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ (న్యాక్) గ్రేడింగ్‌లో జిల్లాకు చెందిన పలు కళాశాలలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకింగ్ కనబరిచారు. కడప నగరానికి చెందిన శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల, కమలాపురానికి చెందిన సీఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలు న్యాక్ గ్రేడింగ్‌లో ఏ గ్రేడ్ సాధించాయి. వీరికి మంగళవారం విజయవాడలో ఏపీ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన శ్రీవివేకానంద మహిళా డిగ్రీ కళాశాలను వారు ప్రత్యేకంగా అభినందించారు.